# 2024(1)THCR

## తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము హైదరాబాద్.

## గౌరవనీయ న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

W.P.No.1165/2015

**తీర్పు తేదీ : 29.01.2024**

జె. అనూష

వర్సెస్

APSRTC, మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఇతరులు.

**ఉదహరించిన పూర్వపు తీర్పు:**

2008 (5) ALD 701

పిటిషనర్ తరపున : Mr. V. సిద్ధార్థ గౌడ్, న్యాయవాది ప్రాతినిధ్యం వహిస్తున్నారు Mr. V. నరసింహ గౌడ్ న్యాయవాది.

ప్రతివాదుల తరపున: శ్రీమతి సాయి మహిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు శ్రీ తూం శ్రీనివాస్, లెర్న్డ్ TSRTC కోసం స్టాండింగ్ న్యాయవాది.

**ఉత్తర్వు:**

పిటిషనర్, తన భర్త మరణాన్ని దృష్టిలో ఉంచుకుని తనకు కారుణ్య ప్రాతిపదికన *(compassionate grounds)* ఉపాధి కల్పించక పోవడం వల్ల భాధితురాలు.

2. పిటిషనర్ తరపున మరియు ప్రతివాదుల తరపున వాదనలు వినిపించారు మరియు రికార్డును పరిశీలించాను.

3. పిటిషనర్ భర్త, అంటే J సుభాష్ 2006 సంవత్సరంలో ప్రతివాదుల-కార్పొరేషన్‌లో తగిన ఎంపిక ప్రక్రియను అనుసరించి కాంట్రాక్ట్ డ్రైవర్‌గా నియమించబడ్డారు. అతను నిరంతరం

పనిచేశేవారు,విధి నిర్వహణలో ప్యాసింజర్ బస్సు నిజామాబాద్ నుండి ఆదిలాబాద్ వరకు నడుపుతుండగా జరిగిన ప్రమాదంలో అంటే ,18.12.2009 నాడు మరణించారు.పిటిషనర్ కేసు ఏమిటంటే, తన భర్త అకాల మరణం కారణంగా , వారు తమ జీవనోపాధిని కోల్పోయారు మరియు ఒక మైనర్ కుమార్తె కాకుండా 11 మరియు 14 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు మైనర్ కొడుకులతో జీవించడానికి వారికి ఎలాంటి ఇతర ఆస్తులు లేవు.అందువల్ల , పిటిషనర్ ప్రతివాది నం.2కి దరఖాస్తు చేస్తూ కారుణ్య ప్రాతిపదికన రికార్డ్ ట్రేసర్ లేదా కండక్టర్ పోస్ట్‌లకు తగిన విద్యార్హతలను పొంది ఉన్నందున సరైన ఉపాధి కల్పించాలని వేడుకొన్నారు. పిటిషనర్ చేసిన అభ్యర్థన, పిటిషనర్ యొక్క దివంగత భర్త మరణించే సమయానికి అతని సేవని / service క్రమబద్ధీకరించబడని కారణంగా తిరస్కరించబడినది.అందువల్ల, బ్రెడ్ విన్నర్ పథకం వారికి వర్తించలేదు. అందుకే, ఈ రిట్ పిటిషన్.

4. ప్రతివాదులు కౌంటర్ అఫిడవిట్ ను, కార్పొరేషన్‌లో పిటిషనర్ దివంగత భర్త సేవను, కాంట్రాక్ట్ డ్రైవర్‌గా అంగీకరిస్తూ దాఖలు చేశారు. ప్రతివాదుల యొక్క ఏకైక వాదన ఏమిటంటే , పిటిషనర్, దివంగత భర్తతో పాటు కాంట్రాక్ట్ డ్రైవర్‌గా నియమించబడిన వ్యక్తుల సేవలను 01.01.2010 నుండి క్రమబద్ధీకరించారు ,అయితే, పిటిషనర్ యొక్క భర్త 18.12.2009న, అంటే అటువంటి క్రమబద్ధీకరణ తేదీకి ముందుగానే మరణించడము జరిగినది. ప్రతివాదుల–కార్పొరేషన్‌లో కారుణ్య నియామక పథకం మరణించిన రెగ్యులర్ ఉద్యోగులపై

ఆధారపడి సిద్దంగా ఉన్న వారికి మాత్రమే వర్తిస్తుందనిమరియు క్యాజువల్ /కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఆధారపడినవారు అదనపు మానేటెరి ప్రయోజనాలకు మాత్రమే అర్హులని, కానీ కారుణ్య నియామకానికి అర్హులు కాదు అని తేదీ 05.05.2000 నాటి సర్క్యులర్ ప్రకారం పేర్కొన్నారు .బ్రెడ్ విన్నర్ పథకం లబ్ధిని, కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఆధారపడిన వారికి వర్తింపజేసే అంశం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల డిపెండెంట్‌లకు కారుణ్య నియామకం పథకం భవిష్యత్తులో అమల్లోకి వచ్చినా కూడా పిటిషనర్కు ఈ పథకం కింద ప్రయోజనం పొందేందుకు అర్హులు కారు అని వారి కేసు . ఎందుకంటే , ఆమె భర్త మరణించిన తేదీ , ఏ తేదీ నుండి ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు అంటే 03.08.2013, ఆ కట్ –ఆఫ్ తేదీ కంటే చాలా ముందుగా ఉన్నది కాబట్టి,. దాని ప్రకారం, వారు రిట్ పిటిషన్‌ను తిరస్కరించాలని ప్రార్థించారు.

5. ఈ కేసు యొక్క నిర్వివాదమైన వాస్తవాలు ఏమిటంటే ,పిటిషనర్ భర్తను 2006లో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా ప్రతివాదుల–కార్పొరేషన్‌లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిన తరువాతే నియమించారు. విధి

నిర్వహణలో ఉండగా నిజామాబాద్ నుంచి ఆదిలాబాద్ కు బస్సు నడుపుతూ జరిగిన ప్రమాదంలో 18.12.2009న మరణించడం కూడా వివాదాస్పదం కాదు. పిటిషనర్ భర్త కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్నారని, మరణించే నాటికి అతని సర్వీసులు క్రమబద్ధీకరించబడలేదనే ఏకైక కారణంతో కారుణ్య నియామక పథకం అతని విషయంలో వర్తించని కారణంగా పిటిషనర్ చేసిన దావా తిరస్కరించబడింది. పిటిషనర్ భర్త 18.12.2009న మరణించడం గమనించాల్సిన విషయం. అయితే , అతనితో పాటు నియమితులైన వ్యక్తుల సర్వీసులు 01.01.2010 నుండి అంటే , అతను మరణించిన 13 రోజుల తర్వాత నుండి అమలులోకి వచ్చేలా క్రమబద్ధీకరించబడినవి.

6. అతని కేసుకు మద్దతుగా , పిటిషనర్ తరఫు న్యాయవాది పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్, హైదరాబాద్ తీర్పులో **కె. ప్రసన్న కుమార్ v. సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) , APCPDCL, కర్నూలు మరియు మరొకరు 2008(5) ALD 701** పై , ఆంధ్రప్రదేశ్పై ఆధార పడ్డారు. పైన పేర్కొన్న తీర్పులో , ఒక ఉద్యోగి తన సర్వీస్‌ను క్రమబద్ధీకరించ బడడానికి ముందే మరణించినప్పుడు, అతని సహోద్యోగుల సేవలను ఒక నెల తర్వాత క్రమబద్ధీకరి స్తే,ఈ కోర్టు మృతుడి కుమారుడికి కారుణ్య నియామకం ఇవ్వాలని ఆదేశించింది. ఆ తీర్పు
ప్రస్తుతం ఉన్న కేసుకు పూర్తిగా వర్తిస్తుంది మరియు పిటిషనర్ కేసు మరింత మెరుగ్గా ఉంది, ఆమె భర్త

18.12.2009న విధి నిర్వహణలో ఉండగా మరణించినందున ఆ తర్వాత 13 రోజులలోపే,అదే విధంగా ఉన్న వ్యక్తుల సేవలు 01.10.2010న క్రమబద్ధీకరించబడినవి. కాబట్టి , పైన పేర్కొన్న తీర్పులో న్యాయస్థానం నిర్దేశించిన చట్టం ప్రకారం, కారుణ్య నియామకానికి పిటిషనర్ అర్హురాలు.

7. కారుణ్య నియామక పథకం మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆకలి బాధల ల నుండి రక్షించేందుకు ఒక ప్రయోజనకరమైన చట్టం అని గమనించాలి. పిటిషనర్ భర్త మరణం మరే ఇతర కారణాల వల్ల కాకుండా, ప్రతివాదుల–కార్పొరేషన్‌కు చెందిన ప్యాసింజర్ బస్సు డ్రైవర్‌గా తన విధులను నిర్వర్తిస్తున్న సమయంలో జరిగిన ప్రమాద ఫలితంగా జరిగింది . కాబట్టి, కేవలం సాంకేతిక కారణాలతో , పిటిషనర్ చేసిన అభ్యర్థనకారుణ్య నియమక అభ్యర్ధనను తిరస్కరించలేము. పిటిషనర్ భర్త మరణించిన వెంటనే అదేవిధంగా నియమించబడిన వ్యక్తుల క్రమబద్ధీకరణను దృష్టిలో ఉంచుకుని , కారుణ్య నియామకం యొక్క ప్రయోజనాన్ని పిటిషనర్‌కు కూడా విస్తరించవచ్చని కోర్టు అభిప్రాయము.కారుణ్య

నియామకం,మరణించిన ఉద్యోగులకుటుంబ సభ్యులకు అందించే అంశం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న కారణంగా పిటిషనర్ యొక్క కేసును తిరస్కరించడానికి లేదు.

8. పైన పేర్కొన్న కారణాల వల్ల , తేదీ 30.12.2014నాటి ఉత్తర్వును రద్దు చేస్తూ రిట్ పిటిషన్ అనుమతించబడింది. ప్రతివాదులకు, కోర్టు ఉత్తర్వు కాపీ అందిన తేదీ నుండి మూడు (03) నెలల వ్యవధిలోగా పిటిషనర్‌కు అర్హతల ప్రకారం ఏదైనా తగిన పదవిలో కారుణ్య నియామకాన్ని కల్పించాలని ప్రతివాదులు ఆదేశించబడ్డారు. ఖర్చులు లేవు.

పెండింగ్‌లో ఉన్న ఇతర దరఖాస్తులు , ఏవైనా ఉంటే, మూసివేయబడ్డాయి.